# July 2019



## సహజ వనరులను రక్షించుకుందాం




చెరువులో పిచ్చిమొక్కల తొలగింపును పరిశీలిస్తున్న శాస్త్రవేత్త

భాకరాపేట, జూలై 10: సహజ వనరులను సంరక్షించుకుంటే భవిష్యత్తులో నీటి కొరత ఉండదని రాస్ కేవీకే శాస్త్రవేత్త సుధాకర్ సూచించారు. చిన్నగొట్టిగల్లు మండలం దేవరాలపల్లి పంచాయతీ కుమ్మరపల్లెలో వాతావరణ అనుకూలిత వ్యవసాయ పథకం ద్వారా సహజ వనరుల పునరుద్ధరణ కార్యక్రమంలో భాగంగా బుధవారం చెరువు మరమ్మతు పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమిపై పడే ప్రతి నీటి చుక్కను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం చెంచమ్మచెరువులో పిచ్చి మొక్కల తొలగింపును పరిశీలించారు. కార్యక్రమంలో నిక్రా శాస్త్రవేత్త ఆనందరాజ్, రైతులు పాల్గొన్నారు.

## ధరణి వేరుశనగతో అధిక దిగుబడులు




రైతులకు విత్తనాలను అందజేస్తున్న శాస్త్రవేత్తలు

భాకరాపేట: వేరుశనగ విత్తన రకంలో ధరణి విత్తనం మంచి దిగుబడులను అందిస్తుందని ఎన్జీ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం సంచాలకులు రాజశేఖర్ అన్నారు. మంగళవారం చిట్టేచెర్లలో రాస్-కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ధరణి రకానికి 35 రోజుల వరకు బెట్టను తట్టుకునే సామర్థ్యం ఉంటుందన్నారు. అంతే కాక ఖరీఫ్ సీజన్‌లో ధరణి విత్తనానికి అనువైన రకం అన్నారు. ఈ సందర్భంగా రైతులు ద్వారా ప్రదర్శన క్షేత్రాలను చేపట్టేందుకు రైతులకు ధరణి రకం విత్తనాన్ని అందజేశారు. వ్యవసాయ పరిశోధకులు కృష్ణారెడ్డి, రూపేష్‌కుమార్, రాస్-కేవీకే శాస్త్రవేత్తలు దివ్య, నిక్రా శాస్త్రవేత్త ఆనంద్‌రాజ్, రైతులు పాల్గొన్నారు.

## పూల సాగులో సేంద్రియ ఎరువులతో సత్ఫలితాలు

రేణిగుంట, జూలై 12 (ప్రభాన్యూస్): పూల సాగులో సేంద్రియ ఎరువులతో సత్ఫలితాలు సాధించవచ్చునని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త సుధాకర్ పేర్కొన్నారు. కేవీకేకు విచ్చేసిన ఏర్పేడు మండల రైతులకు ఆయన టమోటా, వంగ సాగుతో పాటు సంపెంగ పూల సాగు విధానం గురించి వివరించారు. సంపెంగ పూలు సేంద్రియ ఎరువులకు బాగా స్పందించి అధిక దిగుబడులనిస్తాయని రైతులకు తెలిపారు. సంపెంగ సాగులో ఎకరాకు 500 కిలోల వేపపిండి వేయడంవల్ల తెగుళ్ల బెడదను చాలా వరకు అరికట్ట వచ్చునని సుధాకర్ రైతులకు వివరించారు. పూల మొగ్గలను తొలిచే పురుగును నివారించుటకు వేపనూనె లేదా వేప సంబంధిత మందులను పిచికారి చేయాలని పేర్కొన్నారు. సంపెంగ సాగులో రైతులు చేపట్టవలసిన యాజమాన్యం, సమగ్ర సస్యరక్షణ చర్యలను గురించి పూల తోటలకెళ్లి రైతులకు వివరించారు. సంపెంగలో కార్శి తోట (మరదాము) యాజమాన్యం గురించి రైతులకు సుధాకర్ వివరించారు.



సూచనలు ఇస్తున్న కేవీకే శాస్త్రవేత్త సుధాకర్

ఆంధ్రప్రభ Sat, 13 July 2019
https://epaper.prabhanews.com/c/41344576

## పుట్టగొడుగుల పెంపకంపై శిక్షణ

రేణిగుంట: జిల్లాలో ఆసక్తి కలిగిన గ్రామీణ యువత, మహిళలకు రేణిగుంట మండలంలోని కరకంబాడి పంచాయతీలో ఉన్న రాస్ కేవీకేలో పుట్టగొడుగుల పెంపకంపై శిక్షణ తరగతులను నిర్వహించనున్నట్లు ప్రధాన శాస్త్రవేత్త డా.శ్రీనివాసులు గురువారం తెలిపారు. ఆగస్టు మాసంలో మూడు రోజుల పాటు శిక్షణ తరగతులు జరుగుతాయన్నారు. ఈనెల 31లోపు ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 8074006322, 7981070420 నంబర్లను సంప్రదించాలన్నారు.

సాక్షి Fri, 12 July 2019
https://epaper.sakshi.com/c/41300131



## పట్టు పరిశ్రమ లాభదాయకం



మల్బరీ క్షేత్ర ప్రదర్శనలో రైతులు, విద్యార్థులు

తిరుచానూరు(భాకరాపేట): పట్టు పరిశ్రమ లాభదాయకమైనదని పట్టు పరిశ్రమ కేంద్ర శాస్త్రవేత్త పద్మజ పేర్కొన్నారు. రాస్-కేవీకే తిరుపతి వారితో చిన్నగొట్టిగల్లు మండలంలో సోమవారం పట్టు రైతులకు క్షేత్ర స్థాయిలో అవగాహన, విద్యార్థులకు పట్టు పరిశ్రమ స్థాపన గురించి శిక్షణ ఇచ్చారు. చిన్నగొట్టిగల్లు మండల పట్టురైతులు, గ్రామీణ వ్యవసాయ అనుభవ కార్యక్రమం విద్యార్థులకు రెండు రోజులు శిక్షణా కార్యక్రమం జరిగింది. క్షేత్ర స్థాయిలో పట్టు వ్యవసాయంలో చేపట్టిన సాగు పద్ధతులను రైతులు ద్వారా కూడా చెప్పించారు. మల్బరీ సాగు, పట్టు పురుగుల పెంపకం వివరాలు తెలియజేశారు.



## టమోటాలో చీడ పీడలపట్ల అప్రమత్తత అవసరం



